ప్రజాశక్తి
గురువారం 12 డిసెంబర్ 2024 5 కాకినాడ

తీరంలో అలల జోరు..

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనంతో బుధవారం నుంచి ఉప్పాడ సముద్ర తీరంలో ఒక మీటర్ ఎత్తున అలలు ఉవ్వెత్తిన ఎగిసిపడుతున్నాయి. దీంతో మత్స్యకారులు వేటను నిలిపివేశారు. బోట్లను అమీనాబాద్ తీరం వద్ద లంగరు వేశారు. వేట విరామం తరువాత వరుసగా వస్తున్న తుపానుల వల్ల వేట లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. సముద్ర అలలు ఎగిసి పడటంతో బీచ్‌రోడ్లులో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

ఉప్పాడ తీరంలో అల్లకల్లోలంగా సముద్రం

ఎట్టకేలకు ఎన్నికలు

- 14న సాగునీటి సంఘాలకు,
- 17న డిస్ట్రిబ్యూషన్ కమిటీలకు
- తాజాగా నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వాయిదా పెడుతూ వస్తున్న సాగునీటి సహకార సంఘాల ఎన్నికలను ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం జరిపిస్తోంది. ఈనెల 14న వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధ పడింది. 2014లో టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ రెండు సంఘాలకు ఎన్నికలు జరిగాయి. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ సంఘాలను పూర్తిగా విస్మరించింది. వాస్తవానికి ఎన్నికలు జరపాలని చూసినా రెండు సార్లు వాయిదా పడుతూ వచ్చాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 401 నీటి సంఘాలు ఉన్నాయి. గోదావరి డెల్టా సిస్టం (మేజర్) కింద 144, ఏలేరు ప్రాజెక్టు (మేజర్) కింద 25, తొర్రిగెడ్డ ఎత్తిపోతల పథకం (మీడియం) కింద 4, పంపా జలాశయం (మీడియం) కింద 6, సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్టు (మీడియం) కింద ఆరు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద 216 నీటి సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలు 30, ప్రాజెక్టు కమిటీలు ఐదు ఏర్పాటు చేశారు. వీటన్నింటికీ ఎన్నికలు జరుగనున్నాయి.

నోటిఫికేషన్ విడుదల

ఈనెల 11న నోటిఫికేషన్ విడుదల చేశారు. 14న సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఆయా తహశీల్దార్, ఎంపిడిఒ, నీటిపారుదల శాఖ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల వద్ద నోటీస్ బోర్డుల్లో నోటిఫికేషన్‌ను ప్రదర్శించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సాగునీటి సంఘాలకు రెండు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయి. 14న సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, డిసెంబర్ 17న డిస్ట్రిబ్యూషన్ కమిటీల ఎన్నికలు జరుగుతాయి. చిన్న నీటి పారుదల శాఖ సంబంధించి ఒక్కొక్క సంఘంలో ఆరుగురు సభ్యులు, మధ్యతరహా సంబంధించి ఒక్కొక్క సంఘంలో 12 మంది సభ్యులు ఉంటారు.

పదేళ్ల తర్వాత

సాగునీటి సంఘాల బలోపేతానికి 2014లో టిడిపి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించింది. సాగునీటి వనరులకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయి. ఖరీఫ్, రబీ సీజన్లలో కాలువల్లో గుర్రపు డెక్క, పూడిక తీత వంటి పనులు చేపట్టేవారు. వర్షా కాలంలో చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా చూసేవారు. ఒకవేళ గండ్లు పడినా తక్షణం పూడ్చి వేసేలా సాగునీటి సంఘాలు చర్యలు తీసుకునేవి.

అయితే 2019 తర్వాత వైసిపి ప్రభుత్వం సాగునీటి సంఘాలను పూర్తిగా విస్మరించింది. రెండు మూడుసార్లు ఎన్నికలు నిర్వహించాలని చూసినప్పటికీ అంతగా శ్రద్ధ కనబరచలేదు. 2020 ఆగస్టులో సాగునీటి సంఘాలను రద్దు చేసింది. సంఘాల ఛైర్మన్ స్థానంలో డిఇలను ఇన్‌ఛార్జిలుగా నియమించింది. దీంతో సాగునీటి సంఘాలు పూర్తిగా నిస్తేజంగా మారడంతో ఆ వ్యవస్థపై పర్యవేక్షణ కరువైందనే ఆరోపణలు పెద్ద ఎత్తున వెలువెత్తాయి. ఫలితంగా వర్షా సమయంలో జిల్లాలో పలు చెరువులు, సాగునీటికి కాలువలకు గండ్లు పడ్డాయి. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో పొలాలకు సాగునీరు అందని పరిస్థితి దాపురించిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మూడు సార్లు వాయిదా

తొలుత అక్టోబర్ 16న నిర్వహించాలని భావించారు. వివిధ కారణాలతో అప్పట్లో వాయిదా వేశారు. స్వయాన ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించినప్పటికీ ఎన్నికలు జరగలేదు. ఆ తర్వాత అదే నెల 21న నిర్వహించాలని భావించి నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. 21 నుంచి 31 మధ్యలో ప్రాదేశిక నియోజకవర్గాలను ఖరారు చేస్తారని తెలిపారు. మరోసారి నవంబర్ 21న ఎన్నిక ఉంటుందని ప్రకటించారు. కానీ మరోసారి వాయిదా పడింది. చివరకు ఈనెల 14న ఎట్టకేలకు ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధపడింది.

రైతుల సమస్యలు గాలికి

నీటిపారుదల వ్యవస్థ పర్యవేక్షణలో సాగునీటి సంఘాలు కీలకంగా వ్యవహరించేవి. చెరువులు, కాలువల్లో పూడికతీత, తూముల నిర్మాణం, ఆధునీకరణ పనులు, పొలాలు ముంపునకు గురికాకుండా చూడడం వంటివి ఈ సంఘాలు చేసేవి. రూ.5 లక్షల్లోపు పనులను సంఘాలే నామినేషన్ పద్ధతిలో చేయించేవి. పదేళ్లుగా నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో చిన్న సమస్యల పరిష్కారానికి సైతం అధికారులపైనే ఆధారపడాల్సి వచ్చింది. ఇరిగేషన్ శాఖాధికారులకు బాధ్యతలు అప్పగించడంతో ప్రతి పనికి వారే అంచనాలు రూపొందించి టెండర్లు పిలిచేవారు. దీనివల్ల పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటుంది. సాగునీటి సంఘాలు లేకపోవడం వల్ల పంటకాలువలను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. పంటకాలువలు పూడుకు పోవడంతో శివారు భూములకు ఏటా సాగునీటి కొరత తప్పట్లేదు. వర్షాలు వస్తే బోదెలు పూడుకు పోవడంతో నీరు దిగని పంటలను కోల్పోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

ధర్నాలో మాట్లాడుతున్న రైతు సంఘం అధ్యక్షులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు

కేరళపై కక్షపూరిత వైఖరి తగదు

ప్రజాశక్తి - కాకినాడ

కేరళ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం పక్షపాత వైఖరితో వ్యవహరిస్తుందని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. బుధవారం కలెక్టరేట్ వద్ద రైతు, వ్యవసాయ కార్మిక, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషబాబ్జీ, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు, జెవివి నాయకులు డాక్టర్ సూర్యనారాయణ, ఐద్వా రాష్ట్ర నాయకురాలు సిహెచ్.రమణి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుమలశెట్టి నాగేశ్వరరావు, గుర్రాల అప్పారెడ్డి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాజశేఖర్, వల్లు రాజబాబు మాట్లాడారు. నూరు శాతం అక్షరాస్యత, ఆయు:ప్రమాణంలో దేశంలో మొదటి స్థానం, మహిళా సాధికారత, విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు, స్థానిక సంస్థలను బలోపేతం చేయడంలో దేశంలో అగ్ర స్థానంలో పయనిస్తున్న రాష్ట్రం కేరళ అని, స్వామినాథన్ కమిటీ సిఫార్సుల అమలు చేస్తూ రైతుకు, కనీస వేతనం అమలు చేస్తూ కార్మికులకు, వ్యవసాయ కూలీలకు మేలు చేస్తున్న సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం పట్ల కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పక్షపాత వైఖరితో వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయకుండా, రాష్ట్రానికి అప్పులు పుట్టకుండా చేస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. దేశ ప్రజలపై మతోన్మాదాన్ని రుద్ది అన్ని రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చేందుకు కుట్రలు పన్నుతున్న బిజెపికి కేరళ వామపక్ష ప్రభుత్వం కొరకరాని కొయ్యగా మారిందని అన్నారు. అందుకే ఆ రాష్ట్రంపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షగట్టి లక్ష కోట్లకు పైగా రావాల్సిన న్యాయమైన వాటా ఇవ్వకుండా ఆ రాష్ట్ర అభివృద్ధిని అస్థిర పరిచేందుకు కుట్రలు సాగిస్తుందన్నారు. దేశాన్నే కలిచివేసిన వయనాడ్ వరదల్లో వందలాది మంది మరణించినా కేరళ రాష్ట్రానికి కేంద్రం ఒక్క రూపాయి సహాయం చేయలేదన్నారు. కేరళ పట్ల కాక దేశంలోని బిజెపి యేతర ప్రభుత్వాల పట్ల ఇలాగే వ్యవహరిస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూడా ప్రత్యేక హోదా ఇవ్వకుండా మోసం చేస్తుందని నాయకులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కె.సింహాచలం, లాజర్, సిఐటియు జిల్లా నాయకులు పలివెల వీరబాబు, రైతు సంఘం నాయకులు కొండ, గుర్రాల శ్రీనివాస్, నారాయణ రెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు సంతోష్, ఎంకెఎంకెఎస్ నాయకులు యు.సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్ సిద్ధు, ఐద్వా నాయకురాలు భూలక్ష్మి, భవాని పాల్గొన్నారు.

21న జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్నట్లు జడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థాయి సంఘాలు 1 నుంచి 7 వరకూ జరుగుతాయని వెల్లడించారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనలకు లోబడి జడ్‌పి సమావేశం, స్థాయీ సంఘాల సమావేశం జరుగుతుందన్నారు. కావున ప్రజా ప్రతినిధులు, సంబంధిత స్థాయి సంఘాల సభ్యులు, అధికారులు విధిగా 21వ తేదీ ఉదయం 10.30 గంటలకు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

కార్మికులకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

జీడిపిక్కల కార్మికులకు పలువురి మద్దతు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మూసివేసిన చిన్నింపేట జీడిపిక్కల ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన ఆందోళనకు పలువురు మద్దతు తెలిపారు. బుధవారం ప్యాక్టరీ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులను ఎఐసిసిటియు రాష్ట్ర కార్యదర్శి గొడుగు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తామని గొప్పలు చెప్పుకోవడం మాని మూసివేసిన ఫ్యాక్టరీలను తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం కార్మికులతో వెంటనే చర్చించి తగు పరిష్కారం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు శీలం అప్పలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పన కోటేశ్వరరావు, ధర్నాలకోట శ్రీను, మొయ్యేటి సూర్యప్రకాశరావు, కార్మికులు ఎ.వీరబాబు, చక్రధర్, గోవింద్, కృష్ణారావు, ధర్మాజీ, జయలక్ష్మి, భాగ్యలక్ష్మి, చంటి సత్య పాల్గొన్నారు.

కొనసాగిన ఇంజినీరింగ్ కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - పెద్దాపురం, సామర్లకోట, గొల్లప్రోలు

తమ సమస్యలు పరిష్కారం కోరుతూ మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 3వ రోజుకు చేరింది. మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న సమ్మె శిబిరంలో కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. తమకు వేతనాలు పెంచాలని, తమ డిమాండ్లను నెరవేర్చాలని, సమస్యలు పరిష్కరించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు సుంకర నాగేశ్వరరావు, కెవి.రమణ, ఆకుల రామకృష్ణ, స్వామి, వి.భాస్కర్, బి.భద్రరావు, టి.సాయికృష్ణ, జి.నాగేశ్వరరావు, ఎస్‌కె బషీర్, ఎం.శివ, ఎం.భద్రరావు, బి.రవిచంద్రకుమార్, జి.సతీష్, ఎస్.సత్తిరాజు, పి.శ్రీను పాల్గొన్నారు. సామర్లకోటలో జరుగుతున్న మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమ్మెకు కౌన్సిలర్ నేతల హరిబాబు, కో ఆప్షన్ సభ్యులు మన్యం చంద్రరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే సమ్మెకు సిపిఎం నాయకులు పాల్గొని మద్దతునిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో, ఆకలి బాధలతో అలమటించి పోతున్నామని, తమ జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ ఇంజినీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు సమ్మె కొనసాగించారు. యూనియన్ నాయకులు పడాల సూరిబాబు మాట్లాడుతూ చాలీచాలని జీతంతో కుటుంబాన్ని పోషించు కోలేక అప్పులు చేసుకుని బతుకుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధ శ్రీను, మొగిలి స్వామి, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

సామర్లకోట నిరసన శిబిరంలో నినాదాలు చేస్తున్న కార్మికులు

పెద్దాపురంలో మోకాళ్లపై అర్ధనగ్నంగా నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

ప్రతీ ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలే...

ప్రజాశక్తి - గండేపల్లి

నియోజకవర్గంలో ప్రతీ ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలిగా భావించే అండగా ఉంటున్నామని టిడిపి జిల్లా అధ్యక్షులు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నిర్వాహకులు జ్యోతుల నవీన్ అన్నారు. బుధవారం గండేపల్లి గ్రామానికి చెందిన ఎం.అనూష వివాహ వేడుకలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ద్వారా అందిస్తున్న పెళ్లి కానుక రూ.20 వేలను వధువుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ నా కుటుంబ సభ్యురాలిగా భావించే తన తండ్రి జ్యోతుల నెహ్రూ పేరు మీద ఏర్పాటు చేసిన ఫౌండేషన్ ద్వారా పెళ్లి కానుకను అందిస్తున్నట్లు చెప్పారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు. పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలను తెలియ చేస్తే ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయాన్ని అందించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి పరిమి మంగతాయారు, టిడిపి నాయకులు కోర్పు సాయితేజ, పోతుల మోహనరావు, పరిమి బాబు, కుంచే రాజా, వెలమాటి కాశి, బొల్లంరెడ్డి రామకృష్ణ, సుంకవల్లి రమేష్ పాల్గొన్నారు.

నూతన వధువుకు చెక్కును ఇస్తున్న జ్యోతుల నవీన్

అక్రమంగా గ్రావెల్ తరలింపు

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చెందుర్తి గ్రామంలో గత ఐదు రోజులుగా అక్రమ గ్రావెల్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ క్యాంప్ కార్యాలయం వెనుక ఈ అక్రమ దందా సాగుతోంది. పుష్కర కాలువ పోలవరం కాలువ గట్టు మధ్యలో ఉన్న గ్రావెల్‌ను అక్రమార్కులు తరలించుకుపోతున్నారు. రాత్రి, పగలు అని తేడా లేకుండా గ్రావెల్‌ను తరలించుకుపోతున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంపై పలు ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గ్రావెల్ అక్రమ దందాను అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

గ్రావెల్‌ను తరలిస్తున్న వాహనం

మహా గర్జన విజయవంతానికి కృషి

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఈ నెల 15న గుంటూరులో జరగనున్న మాలల మహాగర్జన విజయవంతం చేయడానికి కృషి చేయాలని మండల దళిత యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి దున్న సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్ వద్ద మాలల మహా గర్జన చలో గుంటూరు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలల ఐక్యతను చాటేందుకు నిర్వహిస్తున్న మహాగర్జన సభకు మండల వ్యాప్తంగా మాల సామాజికవర్గానికి చెందిన యువకులు, మహిళలు, మేధావులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిపే నాగేశ్వరరావు, పొలేకుర్రు సర్పంచ్ వెంటపల్లి నూకరాజు, మాజీ సర్పంచ్ దడాల బుజ్జిబాబు, దడాల జగదీశ్వరరావు, కాశి లక్ష్మణస్వామి, జక్కల ప్రసాద్‌బాబు, దున్న మురళీ, రేవు నాగేశ్వరరావు, దాసరి వేణుగోపాల్, గోడి భాస్కరరావు, దుప్పి అదృష్టదీపుడు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సంఘాల నాయకులు

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - కాజులూరు

ప్రశ్న పత్రాల రూపకల్పనలో నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భానుప్రకాష్, గణేష్ మాట్లాడుతూ సమ్మేటివ్ వన్ 2వ తరగతి ప్రశ్నాపత్రంలో భారతదేశ చిత్రపటంలో కాశ్మీర్లో కొంత భాగాన్ని తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సార్వభౌమత్వాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని, దీనిని దృష్టిలో ఉంచుకోకుండా నిర్లక్ష్యంగా ప్రశ్నాపత్రం తయారు చేయడం దారుణమన్నారు. అందుకు గల బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

13న రైతుకు అండగా వైసిపి కార్యక్రమం

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 13న రైతుకు అండగా వైసిపి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 13వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం నుంచి కాకినాడ జడ్‌పి సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి కలెక్టరేట్ వరకూ ప్రదర్శనగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు చెప్పారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం సెంటర్‌కు నియోజకవర్గంలోని వైసిపి కార్యకర్తలు, నాయకులు, రైతులు చేరుకోవాలని కోరారు. .

పెద్దిపాలెం రహదారిని తక్షణమే నిర్మించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఉత్తర కంచి నుంచి పెద్దిపాలెం వెళ్లే రహదారిని తక్షణమే నిర్మించాలని వైసిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని పెద్దిపాలెం గ్రామంలో ఆయన పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణమే విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎల్.బాబులు, డి.లక్ష్మణ్, జె.దొరబాబు, ఎం.శివ పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న ముదునూరి

కార్టూ'నిజం'



వీవర్స్ సొసైటీని సందర్శించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలో చేనేత సహకార సంఘాన్ని బుధవారం కేంద్ర బృందం సందర్శించింది. వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రోడక్ట్ స్కీంలో దరఖాస్తు చేసుకున్న చేనేత సహకార సంఘాల పరిశీలనలో భాగంగా ఢిల్లీకి చెందిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిపిఐఐటి విభాగానికి చెందిన అస్మిన్ కౌర్, నిషికేత్ మిట్టల్, చేనేత జౌళి శాఖ అధికారుల బృందం సొసైటీని సందర్శించి పరిశీలించారు. చేనేత సొసైటీ ద్వారా ఉత్పత్తి జరుగుతున్న వస్త్రాలను, సొసైటీ వనరులు, టర్నోవర్, సాధించిన విజయాలు, ఇతర ప్రాంతాలకు వస్త్రాల అమ్మకాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రస్తుత చేనేత రంగంలో ఆర్థిక స్థితిగతులు, పొందుతున్న వేతనాలు, యువత చేనేత రంగంలోకి రాకపోవడానికి కారణాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ కు ఈ సొసైటీ ఎంపిక అయితే అంతర్జాతీయంగా బ్రాండ్ క్రియేట్ చేసి వస్త్ర ఉత్పత్తులు జరిపేందుకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇండియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ పెయిర్(ఐఐటిఎఫ్) వంటి వాటిల్లో ఈ చేనేత ఉత్పత్తులు అమ్మకాలకు వీలు కల్పించబడుతుందన్నారు. ఈ సొసైటీ పరిధిలోని చేనేత కార్మికులకు చేనేతలోని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇస్తాం న్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ రీజనల్ డైరెక్టర్ ధనంజయరావు, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ పెద్దిరాజు, చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌ఛార్జ్ ఫణిబాబు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు చేతన, గణేష్, సొసైటీ మేనేజర్ తూతిక చంద్రశేఖర్, గాంధీ చేనేత సొసైటీ మేనేజర్ దొరరాజు, తూతిక సత్యనారాయణ, కోటి మల్లిబాబు, చప్పటి సత్యనారాయణ, బొండపల్లి బాబురావు, కొమ్మన వెంకటరమణ, ఓం నమశ్శివాయ, మధుబాబు, పురుషోత్తం పాల్గొన్నారు.

చీరలను పరిశీలిస్తున్న కేంద్ర బృందం ప్రతినిధులు

శిక్షణలో పాల్గొన్న వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక టిటిడిసి శిక్షణా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఆర్‌డిఎస్ కిట్లు, కషాయాలు తయారీ విధానం, ఎ గ్రేడ్ మోడల్, ఎటిఎం మోడల్, ఎన్‌బిఎం షాపుల ఏర్పాటు, ఘన, ద్రవ జీవామృతాల తయారీ విధానంపై ప్రయోగాత్మక శిక్షణ ఇచ్చారు. అలాగే రబి సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై విజయ్‌కుమార్ దిశా నిర్దేశం చేశారు. ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులు వివరాలు ఈ క్రాప్ విధానంలో నమోదు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ జె.ఇలియాజర్, డిప్యూటీ డైరెక్టర్ బివిఎస్‌సి హరి, ఎడిఎ మాధవి, మండల వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య, తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. సుబ్బయ్యమ్మ పేటలో నిర్వహించిన దాడుల్లో బెల్లపు ఊట ధ్వంసం చేశామని, చంద్రమాంపల్లి గ్రామంలో నిర్వహించిన దాడుల్లో అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న వ్యక్తి నుంచి 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారమం - యానాం మెయిన్ రోడ్డులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. యానాం వైపు నుంచి వస్తున్న టాక్సీ ద్రాక్షారం వైపు నుంచి వెళుతున్న మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ప్రమాదంలో కోరంగి కి చెందిన ఈత మణిదీప్, అతను స్నేహితుడు ఆకాశ్ లు గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో తరలించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ద్రాక్షారామ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

లారీ కిందపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చాగల్లులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఊనగట్లకు చెందిన బుర్రా బాలకృష్ణ తాపీ మేస్త్రీగా జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం బైకుపై బుధవారం సాయంత్రం చాగల్లు వెళ్లాడు. జూనియర్ కాలేజీ సమీపానికి వచ్చే సరికి పంగిడి నుంచి నిడదవోలు వైపు వెళ్తున్న లారీ అతన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలకృష్ణ(32) లారీ టైర్ల కిందపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని చాగల్లు పోలీసులు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 9 మంది నిందితులకు రూ.85వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు నిచ్చారు. ఎస్పి ఆదేశాల మేరకు నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహన తనిఖీలు చేపట్టామని ట్రాఫిక్ డిఎస్పి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిని కోర్టులో హాజరు పరచగా 8 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు, మరొక నిందితునికి రూ.5వేలు జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారని తెలిపారు.

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం

ప్రజాశక్తి - గండేపల్లి, తాళ్లరేవు

భూ సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. బుధవారం మండలంలోని మురారి గ్రామంలో తహశీల్దార్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ సభలను నిర్వహిస్తుందని తెలిపారు భూ సమస్యలను పరిష్కరించడమే ఈ గ్రామ సదస్సుల లక్ష్యమని అన్నారు. ఏళ్ల తరబడి చిన్న చిన్న కారణాలతో పేద వర్గాల ప్రజలు, రైతులు భూమి హక్కులను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కోర్పు సాయితేజ, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచె రాజా, జాస్తి వసంత్, సుంకపల్లి రమేష్, బొల్లంరెడ్డి రామకృష్ణ, ఆర్ఐ శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. తాళ్లరేవు మండల పరిధిలోని చొల్లంగి, చొల్లంగిపేట పంచాయతీ కార్యాలయాల వద్ద తహశీల్దార్ పితాని త్రినాధరావు అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఎస్‌డిసి, ప్రత్యేకాధికారి డి.భారతి పాల్గొన్నారు. చొల్లంగిలో 30, చొల్లంగిపేటలో 10 సమస్యలకు సంబంధించి అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటి టి.సూరిబాబు, రీసర్వే డిటి వీరబాబు, ఆర్.ఐ జి.రామకృష్ణ, మండల సర్వేయర్ ఎండీ షఫీ, పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గండేపల్లిలో మాట్లాడుతున్న జ్యోతుల నవీన్

కేంద్ర రైల్వే మంత్రిని కలిసిన ఎంపీ తంగెళ్ల

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మంగళవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు, పలు స్టేషన్లో రైల్వే హాల్టులు కోరుతూ వినతిపత్రం సమర్పించారని ఎంపి క్యాంపు కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల్లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు ఆర్‌యుబి, ఆర్ఒబిలు నిర్మించాలని కోరామన్నారు. అలాగే రైల్వే స్టేషన్లో ప్రయాణికులకు సౌకర్యాలను మెరుగుపరచాలని, జిల్లాలో పలు రైల్వే స్టేషన్లో ప్రధాన ట్రైన్సకు హాల్టులు కావాలని కోరినట్లు చెప్పారు. అన్నవరంలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌కు, పిఠాపురంలో రత్నాచల్, జన్మభూమి ట్రైన్సకు, గొల్లప్రోలులో బొకారో, గుంటూరు-రాయగడ ట్రైన్సకు హాల్టులు కల్పించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. సామర్లకోట జంక్షన్ రైల్వే స్టేషన్లో గౌహతి, నాగావళి, నాందేడ్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్సకు హాల్ట్ కల్పించాలని కోరామన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించారని తెలిపారు.

కేంద్ర మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపి తంగెళ్ల

పెద్దపులి కోసం ట్రాప్ కెమెరాల ఏర్పాటు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలో ఆపరేషన్ టైగర్ కొనసాగుతుంది. పులి కోసం ఫారెస్ట్ అధికారులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల కిందట గిత్త దూడను పులి చంపిన ఘటన తీవ్ర సంచలనం రేపింది. అప్రమత్తమైన ఫారెస్ట్ అధికారులు పులి జాడ కోసం ట్రాప్ కెమెరాలు అమర్చారు. బుధవారం దారపల్లి వాటర్ ఫాల్స్‌కు పర్యాటకులు ఎవరూ రావద్దని ఆదేశాలు జారీ చేశారు. అటవీ ప్రాంతంలో ఉన్న పులి జాడ కోసం ఎప్పటికప్పుడు ఫారెస్ట్ అధికారులు కింద స్థాయి సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేస్తున్నారు. అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న గిరిజన ప్రాంతవాసులకు పులి జాడ కనిపిస్తే తక్షణమే అధికారులకు తెలియజేయాలని, గిరిజనులు అటవీ ప్రాంతంలోకి వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

చెట్టుకు ట్రాప్ కెమెరాను అమర్చుతున్న సిబ్బంది

'రైతులకు న్యాయం చేయాలి'

ప్రజాశక్తి - తొండంగి

మండలంలోని సెజ్ పేరుతో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని మాజీ మంత్రి దాడిశెట్టి రాజా డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వేమవరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలి అధికార పక్ష నాయకుడు యనమల రామకృష్ణుడు రాసిన లేఖను ఆధారంగా చేసుకుని రైతుల నుంచి కారు చౌకగా భూములు లాక్కున్న కెవి.రావు నుంచి రైతులకు నష్ట పరిహారాన్ని చెల్లించాలని కోరారు. కెవి.రావుపై మానవ హక్కుల కమిషన్‌కు రైతుల తరుపున ఫిర్యాదు చేయాలని, అందుకు తమ పార్టీ మద్దతుగా ఉంటుందని యనమలకు కోరారు. అలాగే మత్స్యకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం రూ.20 వేలను ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దాడిశెట్టి రాజా

పలువురిని పరామర్శించిన ఎంఎల్ఎ పంతం

ప్రజాశక్తి - కరప

మండలంలోని పలువురిని ఎంఎల్ఎ పంతం నానాజీ బుధవారం పరామర్శించారు. నడుకుదురు గ్రామం జనసేన పార్టీ నాయకురాలు ముమ్మిడి పుష్పలత కుమారుడు ముమ్మిడి సుధ మోహన్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్ర పటం వద్ద నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాకినాడ రూరల్ సూర్యారావు పేట గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మల్లె భాస్కర్ మామయ్య దాసరి ధనకొండ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పంతం

ఉమ్మడి తూర్పుగోదావరి జట్టుకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రకాశం జిల్లా ఒంగోలులో ఈనెల 7వ తేదీ నుంచి 12వ తేదీ వరకూ జరిగిన 71వ అంతర్ రాష్ట్ర కబాడీ పోటీలకు ఉభయ తూర్పుగోదావరి జిల్లా జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందని జిల్లా కబాడీ అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ గత నెల 17వ తేదీన బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్లో ఉభయగోదావరి జిల్లాల బాలిక, బాల క్రీడాకారులను ఎంపిక చేశామని, .ఎంపికైన క్రీడాకారులు అంతర్ రాష్ట్ర కబాడీ పోటీల్లో పాల్గొన్నారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను కోచ్ పి.వెంకటసాయి ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగ నాయకులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, జిల్లా కబాడి అసోసియేషన్ అధ్యక్షులు వివిఎస్.శ్రీనివాస్, ట్రెజరర్ నిమ్మకాయల కిరణ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ బడుగు శ్రీకాంత్, రిటైర్డ్ పిఇటి వైకుంఠ అభినందించారు.

అతిథుల చేతుల మీదుగా కప్‌ను అందుకుంటున్న ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జట్టు

నిబంధనల ప్రకారం ఉపాధి పనులు చేపట్టాలి

ప్రజాశక్తి - పెదపూడి

ఉపాధి హామీ పథకం పనులను నిబంధనలు ప్రకారం చేపట్టాలని ఇఒపిఆర్‌డి ఎం.సత్యనారాయణ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి పనులపై ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గ్రామాల వారీగా ఈ నెలలో చేసిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో చెరువును అమృత సరోవరాలుగా మార్పు చేసి ఆహ్లాదకరమైన, సుందరమైన రీతిలో మార్పు చేసేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో జియోటేకింగ్ చేసి పెంచుతున్న కొబ్బరిమొక్కలు వేపుగా పెంచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న సిసిరోడ్లు, గోకులాలపై సంబంధిత అధికారులు పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఎపిఒ సత్యనారాయణ, టిఎ మూర్తి, ఎఫ్ఎలు నారాయణ, సురేష్, సతీష్, శ్రీను, పాల్గొన్నారు.

రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని మురారి గ్రామంలో రూ.1.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అన్నారు. బుధవారం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో నడిపించే కూటమి ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. జగ్గంపేట నియోజక వర్గంలో ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సారధ్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఒక్క మురారి గ్రామంలోనే రూ.1.50 కోట్లతో సిసిరోడ్డు, డ్రెయిన్ల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, కోర్పు సాయితేజ, పరిమిబాబు, కందుల చిట్టిబాబు, ఉప సర్పంచ్ జాస్తి వసంత్, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న జ్యోతుల నవీన్

బాల్ బ్యాడ్మింటన్‌కు పూర్వ వైభవం

ప్రజాశక్తి - పెద్దాపురం

బాల్ బ్యాడ్మింటన్‌కు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలని శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్ డైరెక్టర్ సిహెచ్.విజయప్రకాష్ అన్నారు. బుధవారం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబు రాజు స్వగృహంలో ఉభయ తెలుగు రాష్ట్రాల బాల్ బ్యాట్‌మెంటన్ క్రీడాకారుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం బాల్ బ్యాట్‌మెంటన్ క్రీడాకారులను ప్రోత్స హించటం ఈ క్రీడకు పూర్వ వైభవం సాధ్యం అవుతుందన్నారు. పలువురు సీనియర్ బాల్ బ్యాట్‌మెంటన్ క్రీడాకారులు మాట్లాడుతూ క్రీడాకారులలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు రాజా సూరిబాబు రాజును, సీనియర్ బాల్ బ్యాట్‌మెంటన్ క్రీడాకారులను ఘనంగా పూలమాలలు, శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాట్‌మెంటన్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట్రావు దొర, ముప్పన వీర్రాజు, తలాటం రామ మోహన రావు, విజయ్ ప్రసాద్ రెడ్డి, డిఎస్ఎన్.రాజు, లక్ష్మణరావు, హనుమంతు, మన్యం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూరిబాబు రాజాను సత్కరిస్తున్న నిర్వాహకులు

IN THE HON'BLE COURT OF
THE VI ADDL. CIVIL JUDGE
(SENIOR DIVISION)
AT : VISAKHAPATNAM
O.S.419/2021

Between:
Smt. Pinisetti Rajeswari & Smt. Raparthi Pentamma, Rep. by G.P.A. Holder Sri P. Chandra Mohan
...Plaintiff
And
Smt. Gondesh Vijaya & 6 others
...Defendants

SUIT SUMMONS

To, **Defendant No.4:**
Sri Bonthu Bramananda Rao, S/o. Tatayya, Hindu, aged 54 years, R/at Kothumeraka Village, Pasalapudi, (East Godavari District) Presently Dr. B.R.Ambedkar Konaseema Dist.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for permanent injunction restraining the defendants, their men, agents and henchmen etc., whosoever acts on their behalf from ever interfering with their peaceful possession and enjoyment of the plaint schedule property in any manner whatsoever and the suit stands posted to **27-12-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-12-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
SURAMPUDI SRINIVASA RAO,
Advocate
Visakhapatnam, Cell: 9396444445

'నన్నయ' వాలీబాల్ జట్టు ఎంపిక

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో గొల్లల మామిడాడ డిఆర్‌కె.రెడ్డి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కాలేజ్ వాలీబాల్ మెయిన్ టోర్నమెంట్ కం యూనివర్సిటీ టీం సెలక్షన్స్ విజయవంతంగా ముగిశాయి. ఈ టోర్నమెంట్లో వివిధ కళాశాలల నుంచి అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన 30 క్రీడాకారులను వివిధ పొజిషన్లో సెక్టర్ యూనివర్సల్, బ్లాకర్, లిబ్రో ఆడించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 12 మంది మెయిన్ ప్లేయర్స్ 2 స్టాండ్ బై ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన టీంకు మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన అనంతరం 15వ తేదీన కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం యూనివర్సిటీలో జరిగే పోటీలకు పంపనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శివన్నారాయణ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ టి.శ్రీనివాసరెడ్డి, యూనివర్సిటీ అబ్జర్వర్ సత్యనారాయణ, సెలక్షన్ కమిటీ మెంబర్స్ పవన్‌కుమార్‌రాజు, అనిల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ వెంకట్రావు, పీడీలు రాఘవరెడ్డి, ద్వారంపూడి యువ రాజారెడ్డి, వెంకటరెడ్డి, సూరారెడ్డి, లోవరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు

యూనివర్శిటీ వాలీబాల్ మెయిన్ టీం జట్టు


నిరసన శిబిరంలో మద్దతు ప్రకటిస్తున్న మాజీ మంత్రి దాడిశెట్టి రాజా

ఇంజనీరింగ్ కార్మికులకు మాజీ మంత్రి మద్దతు

ప్రజాశక్తి - కోటనందూరు

మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులు చేపట్టిన ఆందోళనకు మాజీ మంత్రి దాడిశెట్టి రాజా, వైసిపి నాయకుడు యనమల కృష్ణుడు మద్దతు తెలిపారు. బుధవారం తుని మునిసిపాలిటీ కార్యాలయం ఎదుట జరుగుతున్న కార్మికుల దీక్షా శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మునిసిపాలిటీ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీసం వేతన రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఆదిత్య అసిస్టెంట్ ప్రొఫెసర్ శైలజరావుకు డాక్టరేట్

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ మేనేజ్‌మెంట్ విభాగం అసోసి యేట్ ప్రొఫెసర్ కె.శైలజరావు డాక్టరేట్ అందుకున్నారు. కృష్ణా యూనివర్సిటీ బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్ డాక్టర్ సిహెచ్. జయ శంకర్‌ప్రసాద్ పర్యవేక్షణలో సమర్పించిన గ్రంథానికి డాక్టరేట్‌ను ప్రదానం చేయడం జరిగిందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణ రెడ్డి తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎమోషనల్ ఇంటెలిజెన్స్ టీచర్స్‌లో చాలా తక్కువగా ఉందని, వాటికి పెంపొందించే మార్గాలు తన గ్రంథంలో శీర్షికలో సూచించారని అన్నారు. అధ్యా పకులు టీచింగ్‌లో సమానంగా రీసెర్చ్‌పైన అవగాహన కలిగి ఉండాలని, సమాజానికి ఉపయో గపడే నూతన ఆవిష్కరణ చేయాలని అన్నారు. డాక్టరేట్ సాధించిన శైలజరావుకి ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.శేషారెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎ.విజయ భార్గవి, మేనేజ్‌మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ ఇంటర్ కాలేజియేట్ వాలీబాల్ టోర్నమెంట్‌లో సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీలో తమ కళాశాలకు చెందిన జట్టు తృతీయ స్థానంలో నిలిచిందని ప్రిన్సిపల్ డాక్టర్ ఆదిరెడ్డి రమేష్ తెలిపారు. విజేతలను డీన్ అకాడెమిక్ డాక్టర్ పి.రవికుమార్, అడ్మినిస్ట్రేషన్ డీన్ డాక్టర్ వైకెఎస్.సుబ్బారావు, డీన్ ఐక్యూఎసి డాక్టర్ సంజీవ్‌రావు, డీన్ కెరీర్ గైడెన్స్ డాక్టర్ డి.కిషోర్ అభినందనలు తెలిపారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులు

అఖిల్ కళాశాలలో ఘనంగా ఫేర్‌వెల్ డే

ప్రజాశక్తి - కాకినాడ

స్థానిక శాంతినగర్‌లోని అఖిల్ జూనియర్ కళాశాల, మెడికల్ అకాడమీ ఫేర్వెల్ డే సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వికాస్ జూనియర్ కాలేజ్ డైరెక్టర్ మదన్ మోహన్, గౌతమి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పెదపూడి డైరెక్టర్ సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అఖిల్ కాలేజ్ డైరెక్టర్ ఆంధ్ర సూర్యనారాయణ మాట్లాడుతూ చదువుతోపాటు ఆటపాటల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ అధ్యా పక బృందం డైరెక్టర్ ఎజిపి ఎస్.శ్రీనివాస్, కృపానందం, శ్రీరామ్, స్వరాజ్యలక్ష్మి, భార్గవి,పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

మన పెద్దాపురం గ్రూపు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతృత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం 150 మంది గర్భినులకు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూపు అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ కాజా నరసింహ మూర్తి శత జయంతి వేడుకల్లో భాగంగా ఆయన కుమారుడు కాజా రాజేశ్వరరావు సాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ చౌదరి, గ్రూపు సభ్యులు ఆనంద్, ప్రశాంత్, నవీన్ నాని, రాజేష్‌కుమార్, రత్నం, జయశ్రీ, లక్ష్మి పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి
వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 57/2019

Between:
Palli Sruti ***...Petitioner***
AND
S.Srinivasa Rao and Others
...Respondents

R-4: Bajaj Allianz General Insurance Co. Ltd., Rep. by its Manager, 3rd Floor, Peejay Plaza, VIP Road, Siripuram, Opp: Hotel Tycoon, Visakhapatnam.

పై నెంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎస్.జి.శంకర్
బి.జె.ఎస్.దివాకర్
రాజమండ్రి
11-11-24 అడ్వకేట్స్, రాజమండ్రి

8వ తరగతి విద్యార్థులకు ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావు పేటలోని ఎసిటి సైన్స్ సెంటర్లో బుధవారం స్థానిక చాచా విద్యా నికేతన్ 8వ తరగతి విద్యార్థులకు ప్రాక్టికల్స్‌పై అవగాహన కల్పించారు. సైన్స్ సెంటర్ నిర్వాహకులు బుద్ధా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతిబింబం వివిధ కోణాలతో రెండు సమతల దర్పణాల మధ్య ఏర్పడిన చిత్రాలు, భౌతిక శాస్త్రంలో కాంతి పుణ్యం ఏర్పడటం, జీవశాస్త్రంలో కణాల నిర్మాణంపై విద్యార్థులతో ప్రయోగాలు చేయించారు. స్లయిడ్ తయారీ, ఏకకణ జంతువులు, మొక్కల కణ స్లయిడ్ తయారీ, న్యూక్లియస్, న్యూక్లియోలస్, క్రోమాటిన్, క్రోమోజోమ్‌లు, కెమెరా, మానవ కన్ను పనిచేసే విధానం వంటి వాటిపై వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం, ల్యాబ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

ప్రయోగాలపై శిక్షణ పొందుతున్న విద్యార్థులు

ప్రభుత్వ దగాపై పోరుబాట పట్టాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

అన్నదాతలను దగా చేసిన కూటమి ప్రభుత్వంపై రైతులు పోరుబాట పట్టాలని, ఆ పోరాటానికి వైసిపి అండగా నిలుస్తుందని వైసిపి ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలో ముద్రగడ నివాసంలో ఆయనను నియోజకవర్గానికి చెందిన రైతులు, వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కూటమి ప్రభుత్వ పాలనలో అన్నదాత సుఖీభవ, ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేకుండా పోయిందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ వైసిపి పాలనలో పంటల కొనుగోలు, ఈక్రాప్ నమోదు, ఆర్‌బికెల ద్వారా మద్దతు ధర లభించేదని అన్నారు. రైతులకి మద్దతుగా ఈనెల 13వ తేదీ అన్నదాతలు, వైసిపి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కలెక్టర్‌కు వినతి పత్రం అందించే కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జల్లిగంపల ప్రభాకర్ రావు, చక్కపల్లి బాబ్జీ, పంది రాజా, తొర్రల చరణ్ రాజ్, గౌతు గంగ బాబు పాల్గొన్నారు.


గిరిబాబును సత్కరిస్తున్న వైసిపి శ్రేణులు

N.M.E.S COLLEGE OF EDUCATION
(Approved by NCTE & Affiliated to Adikavi Nannaya University, Rajahmundry)
Ramesampeta, Anuru Road, Peddapuram Mandal Kakinada Disrict 533437 A.P.
Phone : 9440402405 Website : www.nmecepdp.org

ADMISSION IN TO B.Ed "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. course under management Quota & Spot admission for the academic year 2024-25.
College Status : Non Minority
Intake : 50
College Vacancy Position
Categegory A left over seats (Spot) : 38+5 (EWS)
Category B Seats Management Quota : 12
Eligibility : Bachelor Degree or P.G. with 50% Marks for OC, and 40% for BC, SC, ST with or without Edcet-2023, Xerox copies SSC, Intermediate Marks, Degree or P.G. Marks list, O.D'S, Study certificates (from 10th to Degree) and caste certificate, T.C. should be submitted to the college office by personally between 10A.M. to 4 P.M. on or before 13-12-2024

Cell : 9849063618
9440402405
Smt. Kanikella Manjula, M.Sc., M.Ed
Secretary & Correspondent
Date : 07-12-2024

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ సరిపెల్ల వెంకట సూర్యనారాయణ రాజు అనే సందీప్ S/oవెంకట సుబ్బరాజు, డో.నెం:2-15, పోతుకుర్రు గ్రామం , అయినవిల్లి మండలం , డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి సంజాయిషీ యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ పేరున పోతుకుర్రులోఉన్న వ్యవసాయ భూమి సంబంధించిన **09-06-2016** వ తేదీన ముమ్మిడివరం ఎస్.ఆర్.ఓ లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ దస్తావేజులు పడిపోయినవి. 1) డాక్యుమెంట్ నెంబర్ 3534/2016 రి.సర్వే నెం 119 లో ఏ 2.20 సెంట్లు 2) డాక్యుమెంట్ నెంబర్ 3535/2016 రి.సర్వే నెం 138/17 లో ఏ 0.46 సెంట్లు,139/1 లో ఏ 1.58 సెంట్లు వెరసి ఏ 2.04 సెంట్లు కు సంబంధించిన ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ దస్తావేజులు పడిపోయినవి. **23-09-2024** తేదీన మా క్లయింట్ పోతుకుర్రు వారి ఇంటి వద్ద నుండి అయినవిల్లికి ఆటోలో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలో దస్తావేజులు పడిపోయినవి. సదరు రెండు ఒరిజినల్ దస్తావేజులు ఎంత వెతికినప్పటికీ దొరకలేదు. కాబట్టి మా క్లయింట్ కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మాకు అందజేయవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
టి. శాంతి కమల
న్యాయవాది,అమలాపురం
సెల్ 70136 65313

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి
వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P.No.449/2021

Between:-
Yedakula Rama Krishna
And
1. Kandrapu Naga Satti Babu,And Others
...Respondents
R1. Kandrapu Naga Sathi babu, S/o.Demudu, Hindu, Aged 41 years, Driver of the Lorry crime vehicle bearing No. AP 31 TB 1177, Y. B. Patnam Village, Y.B. Agraharam post, (Yerakabhupati Agra haram) H/o. Gannavaram Panchayathi, Nathayaram(M), Vizag Dt., 531 115. VJCJ
...1St Respondents

పై నంబరు పిటిషన్ 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.03-01-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
G.సతీష్‌కుమార్
G.అంబిక ప్రసాద్
రాజమండ్రి
11-12-2024 అడ్వకేట్, రాజమండ్రి

వినియోగదారుల చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థులందరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కన్స్యూమర్ కమిషన్ ప్రెసిడెంట్ వసంతకుమార్ అన్నారు. బుధవారం స్థానిక భాష్యం హైస్కూల్లో వినియోగదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు బల్లమూడి సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన వినియోగదారుల చట్టం- 2019 పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన వినియోగదారుల చట్టంపై, ఆన్‌లైన్ ఫిర్యాదులపై, వస్తు సేవలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వినియోగదారుల సౌలభ్యం కోసమే రాజ్యాంగంలో చట్టాలను పొందుపర్చారని అన్నారు. ఈ సదస్సులో విద్యార్థులతో ప్రమాణ పత్రం చదివించారు. ఈ సదస్సులో జిల్లా కమిటీ సభ్యులు చెక్కా శశి, పాఠశాల హెచ్ఎం ఎం.సూర్యారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న వసంతకుమార్